క్లుప్తంగా

ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీల్లో ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి రాయితీ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా ఎల్ఆర్ఎస్ చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు.

చిట్యాల: ఎల్ఆర్ఎస్ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలాచారి ఒక ప్రకటనలో తెలిపారు. బీట్ మార్కెట్‌లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11కేవీ లైన్ మరమ్మతు పనులు జరుగుతున్నందున ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు రామగిరి, గాంధీనగర్, బీట్‌మార్కెట్ ప్రాంతం, సీతారామచంద్ర ఆలయం ప్రాంతం, క్లాక్‌టవర్, సావర్కర్‌నగర్, ఎన్జీ కాలనీ, పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

మునుగోడు: పదో తరగతి వార్షిక పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండలవ్యాప్తంగా మొత్తం 407 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 406 మంది విద్యార్థులు మొత్తం పరీక్షలు రాశారు. పరీక్షలను ప్రతిరోజు స్థానిక తహసీల్దార్, ఎంఈఓ, ఎస్ఐలు నిత్యం పర్యవేక్షించారు.

6న కవి సమ్మేళనం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నార్కట్‌పల్లి: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీసోమేశ్వర శివ జ్ఞానపీఠ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని చెరువుగట్టులో ఈ నెల 6న నిర్వహించనున్న కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ట్రస్టు అధ్యక్షులు పోతుల పాటి అరుణ, రామలింగేశ్వరశర్మ కోరారు. కవి సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం చెరువుగట్టులో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు రాజేందర్ శర్మ, ధర్మాధికారి జయరావు రామకృష్ణ, కోశాధికారి హరికృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చండూరు: మున్సిపాలిటీలోని 4వ వార్డు జంగాల కాలనీలో ఎస్‌డీఫ్ నిధులతో సీసీరోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్, కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, మల్లేష్, రామ్మూర్తి, వెంకటేశం, శేఖర్, కిరణ్, ప్రశాంత్, శంకర్, బాలకృష్ణ, నర్సింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి వసతి ఏర్పాటు



దాతలను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

నకిరేకల్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం దాతలు రిటైర్డ్ డ్రైవర్లు ఎండీ మజీద్, కొండ పాండు తాగునీటి వసతి ఏర్పాటు చేశారు. ఈ తాగునీటి ట్యాంక్‌ను సూర్యాపేట ఆర్టీసీ డీఎం లక్ష్మీనారాయణ, ఆర్టీసీ సీఐ సైదులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ కంట్రోలర్ పల్స వీరయ్యగౌడ్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు బెల్లి యాదయ్య, మల్లారెడ్డి, కార్గో నిర్వాహకుడు నగేష్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ అన్నారు. బుధవారం నల్లగొండలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పొన్న అంజయ్య, సీహెచ్ లక్ష్మీనారాయణ, వినోద్‌కుమార్, ఎల్లేష్, ఆశీర్వాదం, పి.సర్వయ్య, ఎండీ జహీర్, కోటయ్య, కె నరసయ్య, కె.మంగారెడ్డి, చంద్రయ్య, అరుణ, లింగయ్య రాము, నరసింహ, ఎల్లయ్య పాల్గొన్నారు.

నేడు మంత్రి కోమటిరెడ్డి రాక

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం నల్లగొండకు రానున్నారు. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయలుదేరి నల్లగొండకు సాయంత్రం 4.30 గంటలకు రానున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగే కాన్వకేషన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం రాత్రి 7.30కు హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

భూముల వేలం నిలిపివేయాలి

- నిరసన వ్యక్తం చేసిన వివిధ సంఘాల, పార్టీల నాయకులు

నల్లగొండ టౌన్ : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.సలీం డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అరెస్టు చేయడం, కేసులు పెట్టడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో చినపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి కొండ అనురాధ, నలప రాజు సైదులు, కోట్ల అశోక్‌రెడ్డి, సత్యనారాయణ, గాదె నర్సింహ, రవీందర్, మధుసూదన్‌రెడ్డి, అరుణకుమారి, సైదాచారి, అవుట రవీందర్, అశోక్, అంజనేయులు, నగేష్, ఉమారాణి, గిరి, శివ, జనార్దన్, సర్వయ్య పాల్గొన్నారు.

భూములను పరిరక్షించాలని నిరసన

నల్లగొండ టూటౌన్ : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ఏబీవీపీ ఎంజీయూ కార్యదర్శి మోహన్ అన్నారు. హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని, విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు వేలం వేయడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉపాధ్యక్షుడు సూర్య, రాజేష్, లోకేష్, సాయి పాల్గొన్నారు.

తిప్పర్తి : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం ఆపాలని డిమాండ్ చేస్తూ తిప్పర్తిలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, నాయకులు గణేశ్, ఆకిటి లింగయ్య, రవి, శశిధర్, లక్ష్మణ్, భిక్షం, పవన్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : ఎంజీయూలో నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

చిట్యాల–భువనగిరి రోడ్డుపై..

చిట్యాల: హెచ్‌సీయూ భూముల వేలం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో బుధవారం చిట్యాల–భువనగిరి రోడ్డుపై సీపీఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పాల్గొని మాట్లాడుతూ భూముల వేలం అడ్డుకుంటున్న విద్యార్థులను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం తగదన్నారు. రాస్తారోకో సందర్భంగా సీపీఎం నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు రోడ్డు మీద నుంచి పంపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి, అర్రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, యాదయ్య, మెట్టు నర్సింహ, అక్కెనపల్లి నాగయ్య, నెల్లికంటి నర్సింహ, కోనేటి రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, జిట్ట స్వామి, పంది నరేష్, మాదరబోయిన వెంకన్న, అర్జున్ పాల్గొన్నారు.



తిప్పర్తి : నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లబ్యానర్‌తో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

శాలిగౌరారం: హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లబ్యానర్‌తో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మక్క బుచ్చిరాములు, కల్లూరి లింగయ్య, సిరుపంగి రాములు, డెంకెల లింగయ్య, తేలుకుంట్ల జగన్, సైదుల శ్రీను, వెంకన్న, శ్రీశైలం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

భూముల వేలం ఉపసంహరించుకోవాలి

మునుగోడు: హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. ఆయన వెంట సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, వెంకటేష్, కట్ట వెంకన్న, నితిన్, బొందు శివ, అనిల్ తదితరులు ఉన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి

నల్లగొండ టౌన్: బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కారింగ్ నరేష్‌గౌడ్, కత్తుల కాశీరాం, పజ్జూరి అశోక్‌గౌడ్, దండంపెల్లి అనిల్‌కుమార్ గౌడ్, ప్రదీప్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కతాల్‌గూడెంలో..

నల్లగొండ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డు కతాల్‌గూడెంలో పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు తండు సైదులుగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలకూరి సంతోష్‌గౌడ్, పజ్జూరి ప్రదీప్‌గౌడ్, అనిల్, దండెంపల్లి సత్తయ్య, అంజయ్య, యాదయ్య, మారయ్య, పరమేష్, చంద్రయ్య, అశోక్, కార్తిక్, దేవేందర్, సత్యనారాయణ నగేష చిరంజీవి, యాదగిరి, వెంకన్న యాదయ్య పాల్గొన్నారు.

చిట్యాల: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని చిట్యాల పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో దుర్గా ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్‌గౌడ్, రేగులగడ్డ నర్సింహగౌడ్, సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మికుల సంఘం అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌గౌడ్, కాసుల సత్యనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు పంతంగి వెంకన్నగౌడ్, పట్టణ అధ్యక్షుడు ఉయ్యాల మల్లేష్‌గౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, దేశగోని బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

గట్టుప్పల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు బండారు చంద్రయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దగోని రాఘవేంద్ర గౌడ్, మాదగాని సత్తయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, ముత్యాలు గౌడ్, వెంకటేశం, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,



నల్లగొండ టౌన్ : పాపన్నకు నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

మర్రిగూడ : పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మండలంలోని పరడ, కట్టంగూర్, బొల్లేపల్లి గ్రామాల్లో గౌడసంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ ఉద్యోగుల సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యర్కల సత్తయ్యగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య, పెద్ది బాలనర్సింహ, పోగుల నర్సింహ, మేడి ఈదయ్య, రెడ్డిపల్లి మనోహర్, రాచకొండ యాదయ్య, యర్కల మల్లేష్, అంతటి శ్రీను, లక్ష్మీనారాయణ, కొంపెల్లి లక్ష్మయ్య, అంజయ్య, జనార్దన్ ఉన్నారు.

రైతుల ఆర్థిక బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: రాష్ట్రంలో రైతుల ఆర్థిక బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. 'సాక్షి'దినపత్రికలో బుధవారం 'కొనుగోలు కేంద్రాల ప్రారంభమెప్పుడో.?'అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులతోపాటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పాంచ్యా నాయక్, నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, కోఆపరేటివ్ మానిటరింగ్ అధికారి జమీల్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఓ సౌమ్యశృతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, ఐకేపీ ఏపీఎం రాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం : ధాన్యం తూకం వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

కనగల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని కనగల్ పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, ఏఓ అమరేందర్‌గౌడ్, పీఏసీఎస్ సీఈఓ రాంచంద్రారెడ్డి మాజీ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్, మాజీ సర్పంచ్ గోలి జగాల్‌రెడ్డి ఏఈఓ నవీన్ సిబ్బంది శంకర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- పలు మండలాల్లో సన్నబియ్యం పంపిణీ

నకిరేకల్ : ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 1, 13 వార్డుల్లో బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 997 రేషన్ షాపులు, 4.66 లక్షల రేషన్ కార్డులు, 13.88 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. అన్ని షాపుల్లో సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోళ్ల వెంకట్‌రెడ్డి, పూజర్ల శంభయ్య, గుత్తా మంజుల, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జమురుద్దీన్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, రేషన్ డీలర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం ఎదురుగా ఉన్న 29వ నంబర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చరిత, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐలు తరుణ్, భవాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, సంపత్, వరాల రమేష్ తదితరులున్నారు.

కేతేపల్లి: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో 2వ నంబర్ రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు పి.సత్తిరెడ్డి, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ జ్యోతి, డైరెక్టర్లు బయ్య ముత్తయ్య, ఎస్‌కే.లతీఫ్, ఎం.పరుషయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: పెద్దకాపర్తిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల: మున్సిపాలిటీలోని ఐదో వార్డు, పెద్దకాపర్తి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీఓ జయలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు చినమల్లయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల, కట్టంగూర్, ముత్యాలమ్మగూడెం గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, సివిల్ సప్లయ్ డీటీ ఆర్ జ్యోతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, పెద్ది సుక్కయ్య ఉన్నారు.



నల్లగొండ: సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

సన్న బియ్యం పేదలకు వరం

నల్లగొండ: రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ల్లగొండలోని 31 వ వార్డు తులసీనగర్‌లో సన్నబియ్యాన్ని ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్ , రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, మాజీ వార్డు కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

తిప్పర్తి : పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరుశురాములు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ ద్రోణార్జున, నాయకులు పల్లె ఎల్లయ్య, కిన్నెర అంజి, ప్రశాంత్, గుండు శ్రీను, డీలర్ల సంఘం అధ్యక్షుడు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పానుగోడులో సన్న బియ్యం పంపిణీ

కనగల్ : మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి గడువు పెంపు



చండూరు : దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీఓ

శాలిగౌరారం: రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల సమర్పణ గడువును ఈ నెల 14 వరకు ప్రభుత్వం పొడిగించిందని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని సూచించారు.

కనగల్ : రాజీవ్ యువవికాసం పథకానికి అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జయరాం అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు హార్డ్‌కాపీని దరఖాస్తు ఫారంతోపాటు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయలన్నారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేనివారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు

చండూరు : రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులను స్వీకరించేందుకు చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను ఎంపీడీఓ యాదగిరి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.


14లోపు దరఖాస్తుల స్వీకరణ

మర్రిగూడ : రాజీవ్ యువ వికాసం పథకానికి ఈ నెల 14లోపు ఆసక్తి గల యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జి.చినమునయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నల్లగొండ: పట్టణ సమీపంలోని 12వ బెటాలియన్‌లో కమాండెంట్ కె.వీరయ్య బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిని టెక్స్‌టైల్స్, దంతవైద్యశాల సహకారంతో పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జగిని వెంకన్న, డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్ వెంకన్న, నర్సింగ్, ఆంజనేయరెడ్డి, కృష్ణ, అర్జున్‌రావు, రాజు, యుగంధర్, ప్రవీణ్, నాగరాజులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : గట్టుప్పల్ మండల పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో గట్టుప్పల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారి గీతాశ్రీనివాస్, ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిశోర్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తిరందాసు రాములు, చెరుపల్లి సత్తయ్య, మాదగాని సత్తయ్య, నారని జగన్, గంజి కృష్ణయ్య, కర్నాటి వెంకటేశం, ఏలే శివశంకర్, అందే రాము, చిలుకూరి అంజయ్య, తిరందాసు ఆనంద్, రాంబాబు, కర్నాటి అబ్బయ్య, హనుమంతు, శ్రీశైలం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ: చలివేంద్రం ప్రారంభిస్తున్న కమాండెంట్ వీరయ్య

పెండింగ్ క్లైమ్స్ పరిష్కరించాలి

రామగిరి(నల్లగొండ): భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అన్నెపర్తి గ్రామంలో చైతన్య తాపీమేస్త్రి అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మర్రి హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ గ్రామ కార్యదర్శి మామిడి అంజయ్య గంగుల నరేష్ గంట శివ యాదగిరి కిరణ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీవారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలకు సంబంధించిన కరపత్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ఆవిష్కరించారు. వేడుకల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, భరత్, అచ్చాలు, స్రవంతి, కొండల్‌రెడ్డి, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూడండి

మర్రిగూడ : వేసవిలో గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు నీటిని అందించాలని, షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. పశువుల దాహం తీర్చేందుకు నీటితొట్లలో ఎల్లప్పుడు నీరుండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎంపీఓ బి.రవికుమార్, ఇన్‌చార్జ్ ఎంపీఓ వివేక్‌సాగర్, పంచాయతీ కార్యదర్శి అనూష, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



తమ్మడపల్లిలో పశువుల నీటి తొట్టిని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మునుగోడు: నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఈ నెల 5న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రవి కోరారు. బయోడేటాతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు.

కనగల్ : మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఈ నెల 5న ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కనగల్ ఎస్ఐ పి విష్ణుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చండూరు : జిల్లా కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వెంకన్న ఒక ప్రకటనలో కోరారు. ఒక్కొక్కరు 10 బయోడేటా ఫారాలు తీసుకుని హాజరుకావాలని కోరారు.

మర్రిగూడ : నల్లగొండలోని పోలీసు కార్యాలయంలో ఈ నెల 5న నిర్వహించే జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి కోరారు. ఈ నెల 5లోపు మర్రిగూడ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మహనీయుల చిత్రపటాల పంపిణీ

కనగల్ : మండల పరిధిలోని శాబ్దుల్లాపురం అంగన్‌వాడీ కేంద్రానికి కనగల్ మండల కేంద్రానికి చెందిన ఎండీ అక్రం, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహనీయుల చిత్రపటాలను సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటాలను అందజేస్తున్న బండమీది అంజయ్య

ఉపాధి పనులపై సమీక్ష

చండూరు : వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన పనులపై బుధవారం ఎంపీడీఓ బండారు యాదగిరి తన చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కనగల్ : మండల వ్యాప్తంగా 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం సంకు హరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు, కూలీలు, రైతులు సకాలంలో హాజరుకావాలన్నారు.

సుంకెనపల్లిలో బడిబాట



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల: సుంకెనపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి బుధవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతికుమారి మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

వీధి లైట్లు మంజూరు

మునుగోడు: మండలంలోని చల్మెడ గ్రామానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధుల నుంచి 50 వీధిలైట్లు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట కొంక చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, రాజయ్య, గాదెపాక యాదయ్య, ప్రభాకర్, రమేష్, లింగయ్య, రమణారెడ్డి, సూరిబాబు, భాస్కర్ ఉన్నారు.